కవర్ స్టోరీ

# నిన్ను నువ్వు ప్రేమించుకో!



అమ్మంటే ఇష్టం.. ఓకే! అమ్మాయంటే చాలా ఇష్టం.. ఇంకా ఓకే!
నాన్నంటే ప్రాణం.. స్నేహితుడంటే ఆరోప్రాణం.. భర్తంటే ఆరాధన.. ఈ లిస్టులో మీ పేరు ఎందుకు రాలేదు?
చివరికి ఓ నటుణ్ని చచ్చేంత ఇష్టపడతారు. ఓ ఆటగాణ్ని ప్రాణప్రదంగా అభిమానిస్తారు!
అందరినీ ఇంతగా ఇష్టపడే మీరు, ఆకాశమంత ప్రేమించే మీరు.. మిమ్మల్ని మీరు ఇష్టపడకుండా ఎందుకు ఉండాలి?
'నాకు నేనేం బాగోను..' అనుకుంటే పొరపాటు. ఎవర్నో ప్రేమించి.. వాళ్లు తిరిగి ప్రేమిస్తే పొంగిపోతాం.
నో అంటే కుంగిపోతాం. మిమ్మల్ని మీరు ప్రేమించి చూడండి.. 'ఐ డోన్ట్ లవ్యూ' అన్న తిరస్కారమే రాదు! అలా ప్రేమించడం వల్ల
మీకు మీరు కొత్తగా కనిపిస్తారు. లోకమంతా ప్రేమించేంత రేంజ్‌కు చేరుకుంటారు. అన్నీ ఉన్నా అసహనంలో
కూరుకుపోతున్న వారికి వ్యక్తిత్వ వికాస నిపుణులు చెబుతున్న మాట కూడా ఇదే! లవ్ యువర్‌సెల్ఫ్. అదే సెల్ఫ్ లవ్.
ఎవరి ప్రేమ కోసమో పడిగాపులు కాసే బదులు మిమ్మల్ని మీరు ఒకసారి ప్రేమించి చూడండి..

... కె.సహస్ర